

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI

బుధవారం, 04 డిసెంబర్ 2024


## 7న నల్లగొండకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం**

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం ఈనెల 7 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్ల విషయమై జిల్లా అధికారులతో, మిగతా 2లో..





## కనుమరుగవుతున్న ప్రేమానురాగాలు, నైతిక విలువలు...

**-ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం**

**-డబ్బుకున్న విలువ మనిషికి లేకుండా పోయింది**

**-పెద్దలు, వయోవృద్ధుల పట్ల గౌరవం నశించింది**

నేటి సమాజంలో డబ్బుకున్న విలువ మనిషికి లేకుండా పోయింది. తరాలు మారుతున్నాయి. సమాజంలో మనుషుల మనస్తత్వాలు మార్పులు చోటు చేసుకుంటున్నాయి. పాత తరాల పెద్దలు కట్టుబొట్లు అమలు పరిచినా ముందు చూపుతో చేసేవారు. అప్పట్లో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కారణంగా కుటుంబ సభ్యులు మధ్య ఆప్యాయతలు, అనురాగాలు కష్టసుఖాల్లో ఆదుకోవడం నాది అనేది కాకుండా మనది అనేది మానవ సంబంధాల నేపథ్యంలో విశ్వాసంగా ఉండేది. డబ్బు కన్నా మనిషికి విలువ ఎక్కువ ఉండేది. ఇంటి యజమాని ఏది చెబితే దానికి కట్టుబడి ఉండేవారు. సమాజంలో పెద్దలను గౌరవించేవారు. వారి మాటకు విలువ ఉండేది. నైతిక విలువలు ఉండేవి. ఉన్నదానితో తృప్తిపడేవారు. పరాయి సామాగ్రి ఆశించే వారు కాదు. కట్టుబాట్లు ఆచారాలలో నియమ బద్ధమైన జీవన నిర్మాణం కొనసాగేది. ఏ వ్యక్తికి ఏ శిక్ష విధించిన వెంటనే అమలు జరిగేది. కుల, మత, జాతి వర్గాలైన అట్టడుగు వర్గాలైన వేష భాష ఆహార వ్యవహారాల్లో క్రమశిక్షణ కనబడేది. అరాచకాలు అన్ని ఏం చేయాలంటే భయపడేవారు.

నాంపల్లి, డిసెంబర్,02(ప్రజా జ్యోతి):
**ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం..** అన్నదమ్ములు, అక్క చెల్లెల మధ్య అనురాగ ఆప్యాయతలు పెరిగి బాల్యం నుంచి యవ్వన దశ వరకు అన్యోన్యంగా నైతిక విలువలతో జీవించేవారు. మానవ విలువలతో కూడిన పౌరాణిక, జానపద, సాంస్కృతిక కథలతో కూడిన చలన చిత్రాలు, హరికథలు, బుర్రకథలు, తోలు బొమ్మలాటలు, నాటకాలు, కుటుంబ సభ్యుల మధ్య నీతి కథలు విద్య వ్యవస్థలో వాటికి నైతిక విలువలు నేర్పేవిగా ఉండేవి. కానీ నేటి ఆధునిక యుగంలో ప్రపంచీకరణ కారణంగా సమాజంలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. బంధుత్వాల మధ్య దూరాలు పెరిగాయి. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగయింది. నాది, నాకు అనే స్వార్థం రోజు రోజుకు పెరిగిపోతుంది. పెద్దలు వయోవృద్ధుల పట్ల గౌరవం నశించింది. ఏదైనా చెప్పిన పాత చింతకాయ పచ్చడి మాటల మాదిరి కొట్టి పారేస్తారు. చిన్నప్పటినుండి తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో ప్రేమనురాగాలతో పెంచుకున్న పిల్లలు ఈనాడు అదే పిల్లలు పెద్దయ్యాక తల్లిదండ్రులను భారంగా మిగతా 2లో..

### గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు

## ఉన్నా.. లేనట్టే..!!!

### నిరుపయోగంగా గ్రామీణ క్రీడా ప్రాంగణాలు

- -మందుబాబులకు అడ్డాగా మారుతున్న వైనం
- - జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు
- - సగానికిపైగా వినియోగంలోకి రాని ప్రాంగణాలు
- - ఇప్పటికైనా వినియోగంలోకి తేవాలంటున్న క్రీడాకారులు

**గ్రామీణ ప్రాంతాల్లోని యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల నిర్మాణాలకు 2020లో బిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. శారీరకధారుడ్యం, మానసిక ఉల్లాసానికి తోడ్పడేవిధంగా గ్రామీణ క్రీడా ప్రాంగణం నిర్మించాలి. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ప్రభుత్వ స్థలం గుర్తించి ఉపాధిహామీ నిధులతో అధికారులు ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే దాదాపు అన్నిగ్రామాల్లో ప్రాంగణాలు పూర్తయ్యాయి. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పనులు పూర్తి చేయించారు. అయినా అవి పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావడం లేదనే విమర్శలు వెలువడుతున్నాయి.**

నిడమనూరు,డిసెంబర్ 03(ప్రజాజ్యోతి):
క్రీడాప్రాంగణాలు మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని పలువురు క్రీడాకారులు ఆరోపిస్తున్నారు. ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలపై దృష్టి సాధిస్తుందా లేదా అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో 844 గ్రామ పంచాయితీలు ఉండగా వాటిలో సుమారు 200 గ్రామాల్లో మిగతా 3లో..




## దేశ సంపదను అదాని, అంబానీలకు దోచి పెడుతున్న మోడి సర్కార్

**అదాని వ్యవహారంపై నోరు మెదపని ప్రధాని మోడి**

**ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ విజయోత్సవాలు ఏంటి ?**

**అమలులో లేని ఆరు గ్యారెంటీలు**

**రైతు భరోసా, రుణమాఫీపై స్పష్టత లేదు**

**సిపిఎం మహాసభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
కేంద్రంలోని మోడి సర్కార్ దేశ ప్రజల సంపదను అదాని, అంబానీలకు దోచి పెడుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. మంగళవారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్న సీపీఎం జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వ పెద్దలకు అదాని గ్రూప్ భారీగా ముడుపులు ముట్టజెప్పిందని అమెరికా కోర్టులో కేసు నమోదైందని అన్నారు. అదాని వ్యవహారం దేశానికి అప్రదిష్టంగా మారిందన్నారు. దీనిపై ఇప్పటికీ ప్రధాని మోడి నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. మిగతా 2లో..



## కాంగ్రెస్ పార్టీలో నల్గొండ జిల్లా నాయకులు డమ్మీలు

**- దివిస్, శ్రీని కంపెనీలతో కుమ్మక్కై అలైన్మెంట్ మార్చారు**

**- రైతుల పక్షాన నిలబడలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీలుగా మిగిలిపోతారు**

**- ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల సమావేశంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్**

చౌటుప్పల్ డిసెంబర్ 3 ( ప్రజ జ్యోతి )
ఉమ్మడి నల్గొండలో కాంగ్రెస్ నాయకులు డమ్మీలుగా తయారయ్యారని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ మిగతా 2లో..



# 7న నల్లగొండకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

మొదటిపేజీ తరువాయి..

కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాత్కాలిక సమాచారం మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి 7 వ తేదీన బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్, నల్గొండ మెడికల్ కళాశాల ప్రారంభం, స్కిల్ సెంటర్ తదితర వాటిని ప్రారంభించి అనంతరం నల్గొండలోని నాగార్జున కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇందుకుగాను ఆయా కార్యక్రమాల వద్ద ఇన్చార్జి అధికారులు ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా బహిరంగ సభ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆమె ఆదేశించారు. ఈ విషయమై ఆమె నీటిపారుదల శాఖ, వైటీపీఎస్, మున్సిపల్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు తదుపరి కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించడంతోపాటు, ఏర్పాట్లపై సూచనలను తీసుకొని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జి. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# కనుమరుగవుతున్న ప్రేమానురాగాలు, నైతిక విలువలు...

మొదటిపేజీ తరువాయి..

భావించి ,మానవ సంబంధాలు నశించి వృద్ధాశ్రమాల్లో చేర్పిస్తున్నారు. మనుషులు మాట్లాడుకోవడానికి సమయం లేకుండా పోయింది. సెల్ ఫోన్లతోనే సమయం కేటాయిస్తున్నారు. నగరికరణ పుణ్యమా అని నవతరం.. ఉమ్మడి కుటుంబాలు అంతరించి పోయి పిల్లలకు ప్రైవసీ ఎక్కువగా లభిస్తుంది. బంధుత్వాలు దూరం కావడానికి కారణం అవుతున్నాయి..

**మాదక ద్రవ్యాల మత్తులో సమాజం**

సమాజంలో అవినీతి, అక్రమాలు, దోపిడీలు, దొంగతనాలు, కుట్రలు, కుతంత్రాలు, స్వార్థం దానికి తోడు నేటి యువత మత్తు పదార్థాలకు బానిస కావడం స్త్రీలపై అత్యాచారాలు పలు సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మాదక ద్రవ్యాల మత్తులో మునిగిపోతున్నారు. జీవితం నాశనం చేసుకుంటున్నారు. మాదక ద్రవ్యాల మత్తులో యవ్వన దశలో అడుగుపెడుతున్న బాల, బాలికల యువతీ, యువకుల్లో శృంగార భావాలు రేకెత్తి యుక్త వయసులో పెడదారుల తొక్కి అంతర్గత రోగాలతో భావి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు.వయసుతో సంబంధం లేకుండా వావి వర్సలు మరిచి అనుచిత ప్రవర్తనతో సమాజానికి చీడ పురుగుల్లా తయారవుతున్నారు తయారవుతున్నారు. మాదకద్రవ్యాలు అశ్లీల మాధ్యమాలపై కట్టడి చేయాలి. అన్నింటికీ పోలీసు వ్యవస్థని దోషిని చేయడం సరి కాదు.

**డబ్బుకున్న విలువ మనిషికి లేకపోయే..**

ప్రస్తుత సమాజంలో ఉన్నత చదువులు అందుబాటులోకి వచ్చి స్త్రీ, పురుషులు ఆధునిక జీవన విధానంలో వేష ,భాష ఆచార్య వ్యవహారాల్లో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. డబ్బులకు ఉన్న విలువ మనిషికి లేకుండా పోయింది.

డబ్బుతో ఏదైనా సాధించొచ్చు అన్న గర్వం సమాజంలో కనిపిస్తుంది. డబ్బు ప్రతిపానికి వెలగడుతుంది. మానవ సంబంధాలన్నీ ఆర్థిక చక్రంలో ఇరుక్కుపోయాయి. మానవ విలువలు, సంబంధాలు మార్కెట్లో సరుకులు అయ్యాయి. సరిహద్దు రేఖలు చెరిగిపోవడానికి డబ్బు ప్రధాన కారణమైంది. కానీ పాపం డబ్బుతో అన్నింటిని కొనలేమని తెలియదు వాళ్లకు.. మనుషుల ప్రేమానురాగాల ముందు ఎన్ని కోట్ల రూపాయలున్న తక్కువే.. ఈరోజు ఉన్న కోట్ల రూపాయలు రేపు ఉండకపోవచ్చు..కానీ ప్రేమానురాగాలు మనిషి చచ్చేంత వరకు వెంట వస్తాయి.

**ప్రస్తుత సమాజంలో ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరించాలి..**

**ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి ఉండాలి.**

వాటిని సక్రమంగా వినియోగించి చట్టాలకు సహకరించాలి. నేరాలు జరిగినప్పుడు వేసే కఠిన శిక్షలు పట్ల ప్రసారమాధ్యమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలి.

**మానవ సంబంధాలు పెంపొందించాలి**

మళ్లీ పాత ఉమ్మడి వ్యవస్థ రావాలి.. పెద్దలు, వయవృద్ధుల పట్ల గౌరవం ,ప్రేమానురాగాలు, విధేయత, ఆప్యాయతలు, అనురాగాలు పెరగాలి. తల్లిదండ్రులను ఆరాధ్య దైవంగా కొలవాలి. భారంగా భావించకుండా ప్రేమగా చూసుకోవాలి. మానవ సంబంధాలు పెంపొందించే విధంగా పిల్లలకు చిన్నప్పటి నుంచి అవగాహన కల్పించాలి. సమిష్టి తత్వ భావన, పరస్పర ఆధారిత భావనలను కలిగించడంలో ఉమ్మడి కుటుంబం పాత్ర కీలకమైనది...

ప్రచురణ కర్త
గాదేపాక రవీందర్ నాంపల్లి..
9652700324

# కాంగ్రెస్ పార్టీలో నల్గొండ జిల్లా నాయకులు డమ్మీలు

మొదటిపేజీ తరువాయి..



ఆవరణంలో ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ దివిస్,శ్రీని కంపెనీ యాజమాన్యంతో కుమ్మక్కై కాంగ్రెస్ నాయకులు ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చారని ఆరోపించారు రీజినల్ రింగ్ రోడ్డును పరిధి 40 కిలోమీటర్లకు పెంచాలని లేని పక్షంలో ట్రిపుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నారు.భూ నిర్వాసితుల వెల్ఫేర్ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు.రైతుల పక్షాన నిలబడలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాబోయే రోజులో మాజీలుగా మిగిలిపోతారన్నారు. ఈ కార్యక్రమం లో చింతల దామోదర్ రెడ్డి, దోనూరు వీరారెడ్డి, దూడల బిక్షం గౌడ్, రమణ గోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కందగట్ల బిక్షపతి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశా యాదవ్, ముత్యాల భూపాల్ రెడ్డి, ఏశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, గుండెబోయిన వెంకటేష్ యాదవ్, ఉడుగు వెంకటేశం గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, ఆలె చిరంజీవి, ఢిల్లీ మాధవరెడ్డి, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, కదారి ఐలయ్య, బాతరాజు వెంకటేశం, జాల వెంకటేశం, బుడ్డా సురేష్, బండ శేఖర్, కానుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.








# దేశ సంపదను అదాని, అంబానీలకు దోచి పెడుతున్న మోడి సర్కార్

మొదటిపేజీ తరువాయి..

విజయోత్సవాలు నిర్వహించడమేంటని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీఐ స్పష్టతలేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్పా ఏ పథకాన్ని సరిగా అమలు చేయడం లేదని ఆరోపించారు. హైడ్రా, మూసీ వంటి వాటిని తీసుకొచ్చి ప్రజల సమస్యలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. హైడ్రాను తీసుకొచ్చి అక్రమంగా పేదల ఇండ్లను కూల్చడం సరైందికాదని, మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిందే కాని 15వేల పేదల ఇండ్లను కూలగొట్టకూడదన్నారు. ముందే పేదలకు ఇండ్లనునిర్మించి ఆ తరువాత మూసీ ప్రక్షాళన చేయాలన్నారు. ఫార్మాసిటీ పేరుతో లగచర్లలో 8వేల ఎకరాలను గుంజుకుంటున్నారని, కలెక్టర్‌ను నిలదీసిన ప్రజల ఇండ్లపై అర్ధరాతి ఇండ్ల మీద పడి మహిళలను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి మాటల్లోనే ప్రజాస్వామ్యం ఉందని, చేతల్లో నిర్బంధకాండ ప్రయోగిస్తున్నారని అన్నారు. లగచర్లలో తొండలు కూడా గుడ్లు పెట్టవని సీఎం రేవంత్‌రెడ్డి అనడం సరైందికాదని, అక్కడ అన్ని పంటలు పండే భూములు ఉన్నాయని, పంటలు పండనిభూములను ప్రభుత్వం తీసుకోవాలని 2013 చట్టం చెప్తుందని అన్నారు. సీపీఎం పోరాటంతోనే ఫార్మాసిటీ రద్దు అయిందని, భవిష్యత్తులో హామీల అమలు కోసం ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు. ఇలాంటి పోరాటాలకు మహాసభ రూపకల్పన చేస్తుందన్నారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, సయ్యద్‌హాసం, కందాల ప్రమీల, ప్రభావతి, నాగార్జున, కూన్‌రెడ్డి నాగిరెడ్డి, బండా శ్రీశైలం,రవి నాయక్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భవిత సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోండి

## విద్యార్థికి వినికిడి యంత్రాన్ని ఏర్పాటు చేస్తున్న ఎంఈఓ ఎండి సలీం షరీఫ్

## కోదాడ కాంప్లెక్స్ పరిధిలోని దివ్యాంగుల ఉపాధ్యాయులకు సన్మానం

కోదాడ టౌన్ ,డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):



కోదాడ బాయ్స్ హై స్కూల్ లో దివ్యాంగుల దినోత్సవం ఘనంగా వేడుకలు.మంగళవారం నాడు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 3న ప్రపంచ దివ్యంగుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు కోదాడ మండల వనరుల కేంద్రంలో ఉన్నటువంటి భవిత సెంటర్ సేవలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగులకు సంబంధించిన శిక్షణ, యంత్ర పరికరాలను పూర్తిస్థాయిలో ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. దివ్యాంగత్వం శాపం కాదు దానిని అధిగమించే పరిస్థితులు నేడు ఆధునిక యుగంలో ఉన్నాయన్నారు. దానికోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక ఉపాధ్యాయులు సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కోదాడ కాంప్లెక్స్ పరిధిలోని దివ్యాంగుల ఉపాధ్యాయులు బద్దు, గంగా భవాని లను సందర్భంగా శాలువాతో సన్మానించారు. బాలుర ఉన్నత పాఠశాలలో గత కొద్ది సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న దివ్యాంగ సిబ్బంది సైదులను సన్మానించడం జరిగింది. పాఠశాలదివ్యాంగ విద్యార్థి మహేష్ ఎనిమిదవ తరగతి కి వినికిడి యంత్రాన్ని అమర్చినారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ , దివ్యాంగుల ప్రత్యేక ఉపాధ్యాయులు వినకల్లు శ్రీనివాసరావు , ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



# అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నదానం

కోదాడ టౌన్ ,డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):
కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో జాతీయ రహదారిని అనుకోని ఉన్న శ్రీ గురుదత్త ధర్మశాస్త్ర



అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద మంగళవారం కావడంతో స్వామివారి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పత్తిపాక కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో దాతలు నరేందర్, నయనతారల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు.

## ఎమ్మెల్యే కు రాజపేట లో కురుమ సంఘం కమిటీ హాల్ మంజూరుకు వినతిపత్రం.

రాజపేట, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి
రాజాపేట మండల కేంద్రంలో కురుమ సంఘం కమిటీ హాల్ నిర్మించుటకు వినతి పత్రం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీరుల అయిలయ్య కు అందజేయడం జరిగింది. దీనికి ఆయన



సానుకూలంగా స్పందించారు కురుమ సంఘం కమిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాజాపేట కురుమ సంఘం మండల నాయకులు రేగు సిద్ధులు, కాకర్ల కనకయ్య, కాకర్ల భరత్, దోమల అభయ్, కాకళ్ళమల్లయ్య , రేగురాములు , రేగుసోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడలకు ఎంపికైన ఆలేరు విద్యార్థి శనిగరం పార్థసారథి

ఆలేరు, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి): నవంబర్ 29 నుండి ఈనెల 1వ తేదీ వరకు కరీంనగర్ జిల్లా హుజరాబాద్ లో జరిగిన 68వ ఎస్ జి ఎఫ్ ఐ అండర్ బాలుల 14 సంవత్సరాల కేటగిరిలో యాదాద్రి జిల్లా ఆలేరు మండలానికి చెందిన శనిగారం పార్థసారథి ఫిజికల్



డైరెక్టర్ పూల నాగయ్య తెలిపారు. జనవరి 1 నుండి 7 వరకు మధ్యప్రదేశ్లో జరిగే అఖిల భారత పాఠశాలల సమైక్య క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్ర తరపున పార్థసారథి పాల్గొనున్నట్లు తెలిపారు. ఆలేరు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పార్థసారథి ఎన్నిక కావడం పట్ల ఆ స్కూలు ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల హర్షం వ్యక్తం చేస్తూ మా పార్థసారధికి మంచి భవిష్యత్తు ఉందని, రాష్ట్రం తరపున ఎన్నికలు కావడం ఎంతో సంతోషంగా ఉందని అంతర్జాతీయ క్రీడాకారులుగా పార్థసారథి ఎదగాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు పార్థసారధికి శుభాకాంక్షలు తెలిపారు.

### గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు

# ఉన్నా.. లేనట్టే..!!!



మొదటిపేజీ తరువాయి..

ప్రాంగణాలను నిర్మించారు. నిడమనూరు మండలంలోని 29 పంచాయతీలకు గాను 29పంచాయితీలతో పాటు పరిధిలోని 16పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో కలిపి 45 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా సుమారు 32క్రీడా ప్రాంగణాలు వినియోగంలోకి తెచ్చారు . గ్రామాలకు దూరంగా నిర్మించినవి కొన్ని, ప్రభుత్వ పాఠశాలలో నిర్మించినవి .మరికొన్ని అదేవిధంగా క్రీడాకారులకు ఉపయోగపడేవిధంగా ఏర్పాట్లు లేకపోవడంతో పెద్దగా ఆసక్తి చూపడంలేదు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు... క్రీడా ప్రాంగణాలను ఎకరం స్థలంలో నిర్మించాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. కానీ గ్రామాల్లో స్థలం కొరతతో ప్రతిపాదనను కుదించారు. పదిగుంటల నుంచి స్థలలాను అధికారులు గుర్తించి నిర్మాణాలు చేపట్టారు. ఇందులో తోరణం, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ ,పిల్లర్ల కోసం రూ.55 వేలు వెచ్చించారు. స్థలాన్ని చదును చేసేందుకు అక్కడ ఉన్న స్థలాన్ని బట్టి మరిన్ని నిధులు మంజూరైయ్యాయి. వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయాల్సి ఉండగా ఎక్కడా ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. కొన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణం గ్రామానికి దూరంగా నిర్మించడంతో గ్రామస్తులు అక్కడికి వెళ్లలేకపోతున్నారు. ఎంపీడీవో, ఇతర అధికారులు చొరవ తీసుకొని అవగాహన కల్పిస్తున్నా గ్రామస్థులు వినియోగించుకోవడం లేదు. కొన్ని గ్రామాల్లో ధాన్యం అరబోసుకోవడానికి, ఇతర పనులకు క్రీడా ప్రాంగణాలను గ్రామస్థులు వినియోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురావాలని క్రీడాకారులు, జిల్లాలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

-క్రీడా ప్రాంగణాలు వినియోగంలోకి తీసుకరావాలిః-
మండలి నాగేందర్,రాజన్నగూడెం



క్రీడా ప్రాంగణాలలో సరైన ఏర్పాట్లు లేకపోవడం.. . గ్రామాలకు దూరంగా నిర్మించడం వల్లన ఎవ్వరూ పెద్దగా పట్టించుకోవడం లేదు.. ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం పోటీపడే వారికి సరైన సదుపాయాలు లేకపోవడం. రూ. లక్షలు వెచ్చించి నిర్మిస్తే (వృథా)ని రూపయోగంగా తయారైయ్యాయి.
కొన్ని గ్రామాల్లో మందుబాబులకు అడ్డాగా మారాయి. పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకరావాలని పలువురు కోరుతున్నారు

# క్రమశిక్షణ, అంకితభావంతో విధులను నిర్వర్తించాలి

### తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్

### తుంగతుర్తి సర్కిల్ పోలీస్ స్టేషన్ ల కు 22 మంది నూతన కానిస్టేబుల్ కేటాయింపు

తుంగతుర్తి, డిసెంబర్ 3,(ప్రజా జ్యోతి):
క్రమశిక్షణ అంకిత భావంతో విధులను నిర్వర్తించాలని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ అన్నారు.9 నెలల కఠోర శిక్షణ పూర్తి చేసుకొని 16 మంది పురుషులు మరియు 6 మంది మహిళలు మొత్తం 22 మంది



నూతన కానిస్టేబుల్స్ తుంగతుర్తి సర్కిల్ లోని తుంగతుర్తి, నూతనకల్, మద్దిరాల పోలీస్ స్టేషన్ లో రిపోర్టు చేసిన సందర్భంగా డి. శ్రీను నాయక్ తుంగతుర్తి సర్కిల్ పోలీస్ స్టేషన్ లో సమావేశం ఈ సందర్భంగా నూతన కానిస్టేబుల్స్ కు శుభాకాంక్షలు తెలిపి పోలీస్ విధులపై నిజ జీవితంలో చేయవలసిన పనులపై ప్రత్యేకంగా సూచనలు చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... పోలీస్ వ్యవస్థ సమాజంలో బాధ్యతాయుతమైన పాత్రను పోషిస్తుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో చేయవలసిన విధులపై కనీస అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని సూచించారు. లక్ష్యాలు, సవాళ్లతో కూడినది పోలీస్ ఉద్యోగం అని,లక్ష్యం తో పనిచేసి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలి క్రిమినల్స్ పట్ల కఠినంగా ఉండాలని తెలిపారు.విధులు నిర్వర్తించే సమయంలో సమాజం దృష్టి పోలీసు సిబ్బందిపై ఉంటుంది కావున చక్కని యూనిఫాం లో క్రమశిక్షణతో, బాధ్యతగా, ఆదర్శంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు.ప్రజలకు సేవలు అందించడానికి పోలీసు ఉద్యోగం మంచి మార్గం అన్నారు. క్రిమినల్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తూనే సాధారణ ప్రజలతో స్నేహపూర్వక వాతావరణం కలిగి ఉండాలని ఆదేశించారు. సమస్యలతో బాధితులు పోలీసు స్టేషన్ కు వస్తారని,అలాంటి వారికి ధైర్యం, భరోసా కల్పించాలని అన్నారు. మన ప్రవర్తన, మన విధుల వల్ల మన తల్లిదండ్రులకు, పోలీస్ శాఖకు, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. క్రమశిక్షణ లేకుండా ప్రజలను ఇబ్బందులు పెడితే శాఖాపరమైన చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. లక్ష్యంతో పనిచేసి అక్రమ రవాణాను, అసాంఘిక కార్యకలాపాలను నివారించాల్సిన బాధ్యత మీపై ఉన్నది, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా ను అరికట్టడంలో, డ్రగ్స్ నివారించడంలో, సైబర్ మోసాలను నివారించడంలో, మహిళలకు రక్షణ కల్పించడం బాగా పని చేయాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్, నూతనకల్ ఎస్సై మహేంద్రనాథ్, మద్దిరాల ఎస్సై వీరయ్య నూతన కానిస్టేబుల్ లు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో దివ్యాంగులను ప్రోత్సహించాలి : ఎం ఇ ఓ బాలు

మిర్యాలగూడ, డిసెంబర్ 03,( ప్రజాజ్యోతి ):
అన్ని రంగాలలో దివ్యాంగులనుప్రోత్సహించాలని మండల విద్యాశాఖ అధికారి లావురి బాలు కోరారు. ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని భవిత కేంద్రంలో విద్యార్థులకు బహుమతులు, వినికిడి యంత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం భవిత కేంద్రంలో ప్రతి సోమవారం ఉచితంగా ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహిస్తారని తెలిపారు. వారి వెంట వచ్చే తల్లిదండ్రులకు ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్ కూడా ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శారీరకలోపం ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తల్లిదండ్రులను కోరారు. వారిని చదువుల వైపు మళ్ళించాలని అన్నారు. ఉద్యోగాలలో మూడు శాతం రిజర్వేషన్ దివ్యాంగులకు ఉన్నందున ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యంతో విద్యాభ్యాసం చేసి ఉన్నత ప్రతిభ చూపాలని కోరారు. సమాజం కూడా దివ్యాంగులను అందరితో సమానంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు జ్యోతి, బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

బదిరుల ఆశ్రమ పాఠశాలలో :- ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. నంద మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సౌకర్యాలు వినియోగించుకుని దివ్యాంగులు చదువులో ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## న్యాయవాదులు మొగుళ్ళ రాజిరెడ్డి , పెంట రమేష్ లకు ఘన సన్మానం. మోత్కుపల్లి ప్రవీణ్

రాజాపేట, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)
న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా ఆలేరు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి , యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు.1 పెంట రమేష్ న్యాయవాదులను మంగళవారం రోజున రాజాపేట మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మోత్కుపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తి



ఎంతో పవిత్రమైన వృత్తి అని అన్నారు. న్యాయవాదులు బాధ్యత గల గొప్ప వృత్తిలో ఉన్న న్యాయవాదులు పక్షపాతం చూపించకుండా న్యాయం వైపు నిలబడాలని కోరుకుంటునని అన్నారు . అనంతరం జర్నలిస్ట్ సంఘం జిల్లా నాయకుడు ఎం.డి యూసుఫ్ మాట్లాడుతూ న్యాయస్థానం చీకట్లో ఒక దీపమైతే ఆ దీపాన్ని వెలిగించే వ్యక్తులు న్యాయవాదులు అని ఘనంగా కీర్తించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్న నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు రేగు సిద్ధులు, రిటైర్డ్ టీచర్ పాకాల క్రిష్టోఫర్, మన్నే రాములు ,రావి కొండల్ రెడ్డి, పాండవుల బసవయ్య, ఎర్రగుంట ప్రభాకర్ , ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక టిప్పర్ పట్టివేత..

చింతలపాలెం డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి) :- ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ టిప్పర్ ను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జగ్గయ్యపేట నుండి చింతలపాలెం కు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా ఇసుకను అక్రమ



రవాణా చేస్తున్న టిప్పర్ (ఏపీ 39 యుకె 2830) ను చింతలపాలెం గ్రామ శివారులో పట్టుకున్నారు. సరైన అనుమతులు లేకపోవడంతో వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై అంతిరెడ్డి తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

## ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ కు సన్మానం

ఆలేరు, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన జంగా రాఘవరెడ్డికి ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా పాలన యాత్రలో భాగంగా



మంగళవారం ఆలేరు పట్టడానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ పేడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఆలేరు మదర్ డైరీ అతిథి గృహంలో ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, ఒకటవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ చింతల ఫణి శ్రీ సునీత శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, కౌన్సిలర్ సమంతా రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి తదితరులున్నారు.

# రాచకొండ కు గోదావరి జలాలే పరిష్కారం

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆలోచన

సంస్థాన్ నారాయణపురం,
డిసెంబర్ 03, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలో కరువు కాటకాలను దూరం చేసి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలంటే గోదావరి జలాలు రాచకొండకు రప్పించాల్సిన అవసరం ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ నాయకులు రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బస్వాపురం రిజర్వాయర్ నుంచి గోదావరి జలాలను రాచకొండ కు రప్పించి రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. కృష్ణా జలాలను శివన్న గూడెం రిజర్వాయర్ ద్వారా లిఫ్ట్ చేసి రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని చూసినా అది సాధ్యమయ్యే పనిగా కనిపించడం లేదన్నారు. అందుకే నిపుణులతో ఆలోచించి బస్వాపురం రిజర్వాయర్ ద్వారానే గోదావరి జలాలను ఇక్కడకు తరలిస్తే ఈ ప్రాంతం శాశ్వతంగా కరువు కాటకాలకు దూరమవుతుందన్నారు. భూగర్భ జలాలు అడుగంటి ఈ ప్రాంత రైతులంతా సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎలాంటి సాగునీరు ప్రాజెక్టులు లేని ఈ ప్రాంతానికి గోదావరి జలాలే శాశ్వత పరిష్కారం చేయడానికి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు మందుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ సర్పంచులు దోనూరు జైపాల్ రెడ్డి, కొన్రెడ్డి నరసింహ, నోముల మాధవరెడ్డి, జర్పుల కవిత జగన్, నాయకులు ఎండి నయం షరీఫ్, రాచకొండ రమేష్, ఉప్పల కృష్ణ, చిలువేరు అంజయ్య, ఎర్రోళ్ల



ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ కు గోదావరి జలాలే పరిష్కారం

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,
డిసెంబర్ 03, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలో కరువు కాటకాలను దూరం చేసి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలంటే గోదావరి జలాలు రాచకొండకు రప్పించాల్సిన అవసరం ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ నాయకులు రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బస్వాపురం రిజర్వాయర్ నుంచి గోదావరి జలాలను రాచకొండ కు రప్పించి రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. కృష్ణా జలాలను శివన్న గూడెం రిజర్వాయర్ ద్వారా లిఫ్ట్ చేసి రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని చూసినా అది సాధ్యమయ్యే పనిగా కనిపించడం లేదన్నారు. అందుకే నిపుణులతో ఆలోచించి బస్వాపురం రిజర్వాయర్ ద్వారానే గోదావరి జలాలను ఇక్కడకు తరలిస్తే ఈ ప్రాంతం శాశ్వతంగా కరువు కాటకాలకు దూరమవుతుందన్నారు. భూగర్భ జలాలు అడుగంటి ఈ ప్రాంత రైతులంతా సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎలాంటి సాగునీరు ప్రాజెక్టులు లేని ఈ ప్రాంతానికి గోదావరి జలాలే శాశ్వత పరిష్కారం చేయడానికి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు మందుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ సర్పంచులు దోనూరు జైపాల్ రెడ్డి, కొన్రెడ్డి నరసింహ, నోముల మాధవరెడ్డి, జర్పుల కవిత జగన్, నాయకులు ఎండి



నయం షరీఫ్, రాచకొండ రమేష్, ఉప్పల కృష్ణ, చిలువేరు అంజయ్య, ఎర్రోళ్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని బిజెపి బైక్ ర్యాలీ

### విలేకరులతో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్

### బైకు ర్యాలీతో బిజెపి పార్టీ శ్రేణులు

ఆలేరు, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి): అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేశం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన కావస్తున్న ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో ప్రజాపాలన కొనసాగిస్తుందని, రైతులకు ఇచ్చిన రైతు భరోసా పథకం ఎకరానికి రూ.15,000, రైతు కూలీలకు రూ.12,000 ఏమైందని, మహాలక్ష్మి పథకం రూ.2500, కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా డిక్లరేషన్ పేరుతో ఓట్లు దండుకొని వంద రోజుల్లో 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మోసం చేసిందని, పైగా పథకాలను పూర్తి చేసినట్లు విజయోత్సవాలు చేసుకోవడమేమని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని నీ చైతన్యపరిచి హామీలు అమలు చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు భోగ శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి రమా, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తేరాల శంకర్, మండల ఉపాధ్యక్షుడు మాసాపేట రాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు అర్చన, నాయకులు కటకం వెంకటేష్, కాంద్రాజు శ్రీనివాస్, అంకం రాజు, తేరాల నరసింహులు, అంకం శ్రీనివాస్, భాస్కర్ గౌడ్, వడ్డేపల్లి కిషన్, అమరేందర్, సందీప్, గజరాజుల శంకర్, అభిలాష్, కిషోర్, శ్యామల, శ్రీకాంత్, జీ పరుశురాములు, భాను, సారయ్య, కృష్ణమూర్తి, శివ, మైపాల్, భాస్కర్, అజయ్ తదితరులు ఉన్నారు.





## మహిళ శక్తి క్యాంటిన్ ప్రారంభించిన యాదాద్రి జిల్లా ప్రిన్సిపాల్, జడ్జ్, యాదాద్రి,జిల్లా కలెక్టర్

భువనగిరి డిసెంబర్ 3
(ప్రజాజ్యోతి)
ప్రజా పాలన ప్రజా విజయో త్సవాలలో,భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు,కాంప్లెక్స్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను,జిల్లా





కలెక్టర్ యం.హనుమంత రావు జిల్లా ప్రిన్సిపల్ జడ్జ్ ,ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ లకు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో సహాయం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి మహిళా సద్వినియోగం కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి,స్టేట్ మిషన్ కోఆర్డినేటర్,ప్రసన్న న్యాయ వాదులు,కోర్టు సిబ్బంది, అధికారులు,మహిళాసంఘాల వారు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెం పోలీస్ స్టేషన్ కు నలుగురు కానిస్టేబుల్ రాక

నడిగూడెం, డిసెంబర్ 3 ,ప్రజా జ్యోతి : నూతనంగా కానిస్టేబుల్ ఉ



ద్యోగాలు పొంది శిక్షణ కాలం పూర్తి చేసుకొన్న కానిస్టేబుల్ రవి వర్మ,కళ్యాణ్, సాయి చందన, మమత లు నడిగూడెం పోలీస్ స్టేషన్ లో మంగళవారం విధులలో చేరారు. ఈ సందర్భంగా ఎస్సై జి అజయ్ కుమార్ మాట్లాడుతూ నలుగురు కానిస్టేబుల్ రాకతో సిబ్బంది కొరత కొంత తీరనున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కానిస్టేబుళ్లకు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## జిల్లా మహాసభలకు కదిలిన నార్కట్ పల్లి ఎర్రదండు

నార్కట్ పల్లి డిసెంబర్ 3( ప్రజా జ్యోతి): మిర్యాలగూడలో జరిగే సిపిఐ(ఎం) 21వ జిల్లా మహాసభలు రెండవ రోజు మంగళవారం ప్రతినిధుల సభ బృందావన గార్డెన్ లో అతి ఉత్సాహపూర్వతమైన వాతావరణంలో ప్రారంభంమైనవి. ఈ మహాసభలకు నార్కట్ పల్లి మండలం నుంచి 15 మంది ప్రతినిధులుగా పాల్గొన్నారు . ఈ మహాసభలకు పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, కల్లూరి యాదగిరి,జాల యాదమ్మ, కల్లూరి యాదమ్మ,కొప్పు శ్రవణ్, దండు రవి, కల్లూరి కంఠం, కట్ట రామచంద్రం,ముప్పిడి సత్యం,దండు నాగరాజు, శ్రీను, శంకరయ్య,హాజరయ్యారు.



# కులమతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించిన యువ నాయకులు ఇల్యాస్ మొహమ్మద్

భువనగిరి,రూరల్ డిసెంబర్3
(ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని అనంతారం గ్రామంలో కుల మతాలకు అతీతంగా,అయ్యప్ప స్వాములకు,అన్నదానం నిర్వహించిన





యాదాద్రి భువనగిరి జిల్లా,యువ నాయకులు ఇల్యాస్ అహ్మద్ కు భక్తులు శాలువాతో సత్కరించి,ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా, అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ హిందూ ముస్లిం అంటూ, బేదాభిప్రాయం లేకుండా ఒక,ముస్లిం,వ్యక్తి యువ నాయకులు ఇల్యాస్ అహ్మద్,వందల మంది అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదే విధంగా,ప్రతి ఒక్కరు కుల మతాలకు అతీతంగా ఒకరికొకరు,సహాయ పడుతూ సమాజం లో కలిసి బ్రతకాలని అన్నారు. అలాగే యువ నాయకులు ఇల్యాస్ మొహమ్మద్,మాట్లాడుతూ అయ్యప్ప,భక్తులకు అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందని హిందూ,ముస్లిం భాయ్,భాయ్ లాగా అందరు కలిసి మెలిసి ఉండాలని అన్నారు. ఎవ్వరికి ఎటువంటి ఆపద వచ్చిన కుల మతాలకు అతీతంగా నేరుగా తనను సంప్రదించాలని అన్నారు. అనంతరం స్వాములతో కలిసి భోజనం తిన్నారు. ఈ కార్యక్రమం లొ అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంపూర్ణ వికాసమే లక్ష్యం.!

### నియోజకవర్గ ప్రజలకు ఋణపడి ఉంటా

### 7300 మంది హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

### నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

హాలియా,డిసెంబర్3(ప్రజా జ్యోతి) విద్యార్థుల సంపూర్ణ వికాసమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు





అన్నారు. మంగళవారం హాలియా పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని గురుకుల, మైనార్టీ స్కూల్,కస్తూరిబా గాంధీ పాఠశాలల విద్యార్థులు హాస్టల్ లో ఉంటూ చలికాలంలో చలి తీవ్రతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్య తన దృష్టికి రావడంతో వెంటనే స్పందించి తన స్వంత ఖర్చులతో దుప్పట్లు కొనుగోలు చేయించి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక మెజారిటీ ఇచ్చి అసెంబ్లీకి పంపిన నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా ఋణపడి ఉంటానని చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాలలో నివసిస్తూ విద్యనభ్యసించే విద్యార్థులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నడూ లేనంతగా 40 శాతం మెస్ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్స్ గురుకులాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు,ఏ సమస్య వచ్చిన వెంటనే తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు అహర్నిశలు శ్రమించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇక నుంచి ప్రతి ప్రభుత్వ వసతిగృహాలు గురుకులాలలో నెలలో ఒకరోజు బస చేసి సమస్యలు తెలుసుకుని తీరుస్తానని విద్యార్థులకు చెప్పారు. అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాల దివ్యాంగులకు మొదటి విడతగా రూ 10 లక్షల రూపాయల విలువైన ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్,సోలార్ సైకిళ్లు కూడా అందజేస్తాని చెప్పారు. కార్యక్రమానికి ముందుగా తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,అంకతి సత్యం,మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి, ఎంఈఓ గూండా కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ఘాతంతో గేదె మృతి

తిరుమలగిరి (సాగర్), డిసెంబర్ 03, (ప్రజాజ్యోతి): విద్యుత్ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన మంగళవారం మండలంలోని బోయగూడం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పాడిరైతు నెమలి రమణారెడ్డి పాడి గేదె మేతకు వెళ్లి ట్రాన్స్ఫారం వద్ద విద్యుత్ఘాతానికి గురై మరణించింది. దీని విలువ సుమారు 70 వేల రూపాయలు ఉంటుందని రైతు రమణారెడ్డి తెలిపారు. ప్రభుత్వం పాడిరైతు ను ఆదుకోవాలని కోరారు.



## ఘనంగా అంతర్జాతీయ వికలాంగ దినోత్సవ వేడుకలు

చింతలపాలెం డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండల కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్



సెంటర్ వద్ద సూర్యాపేట జిల్లా వికలాంగుల మహిళా అధ్యక్షురాలు నరాల రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎస్సై అంతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఎస్సై ఆంతి రెడ్డి మాట్లాడుతూ ప్రతిభ గల వారికి వైకల్యం ఏమాత్రం అడ్డు కాదని సమాజంలో ఉన్న అవకాశాలను వినియోగించుకుని విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నంది రెడ్డి ఇంద్రారెడ్డి, చింత్రియాల సురేందర్, ఏసు, చిత్తలూరి వీరబాబు, రఫీ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం : మండల విద్యాధికారి ఛత్రు నాయక్

గరిడేపల్లి,డిసెంబర్ 03(ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని భవిత కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని మండల విద్యాధికారి ఛత్రు





నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థిని, విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ వికలాంగుల విద్యార్థులందరినీ సకలాంగుల విద్యార్థులతో సమానంగా చూడాలన్నారు. బధిర పిల్లలకు,బుద్ధిమాంద్య విద్యార్థులకు భవిత కేంద్రం నందు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దివ్యాంగ విద్యార్థులకు 10వ తరగతి లో మార్కుల రాయితీ కలదని, అలాగే వీరికి సత్వర ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి అన్నారు. కావున ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాయితీలు దివ్యంగ విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పి జి. అవంతిక, స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడు జి సురేష్ రెడ్డి, ఎం. మణి సిఆర్పి రామకృష్ణ, దివ్యాంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురుకుల బాట

## గురుకులాలను తనిఖీ చేసిన బి.ఆర్.ఎస్ 5 మెయిన్ కమిటీ సభ్యులు

ఆలేరు, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి): రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆలేరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకులం, మైనార్టీ బాలికల విద్యాలయాన్ని ఫైవ్ మెన్



కమిటీ సభ్యులు పరిశీలించారు. ఆలేరు పట్టణంలోని గురుకుల పాఠశాలలో ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆంజనేయ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, తుంగ బాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యల గురించి ఉపాధ్యాయులను, విద్యార్థులను విడివిడిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో అపరిశుభ్రంగా ఉన్న వంటశాల, నాణ్యతలే నువ్వు కూరగాయలను, అధ్వానం గున్న టాయిలెట్ రూమ్స్ ను పరిశీలించారు. ఆయా పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, వసతులు, సమస్యలు తెలుసుకుని రికార్డు చేసుకున్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని, వసతుల, మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో విఫలమైందని, పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులు విద్యను అందుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో విద్యార్థులకు సన్నబియ్యం, మెరుగైన వసతులు కల్పించామని, విద్యారంగానికి ప్రాముఖ్యతనిస్తూ, అధిక నిధులు అందజేశామని, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో గురుకుల పాఠశాలలు నెలకొల్పినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, కౌన్సిలర్





బేతి రాములు, నాయకులు ఆడెపు బాలస్వామి, కుండే సంపత్, పత్తి వెంకటేష్, పంతం కృష్ణ, దయ్యాల సంపత్, కూల్ల సిద్ధులు, టింకు, సుదర్శన్, సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులకు ఆరువేల పెన్షన్ అందించాలి

## – వి హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్

మిర్యాలగూడ, డిసెంబర్ 03,( ప్రజాజ్యోతి ): రాష్ట్రంలో దివ్యాంగులకు నెలకు 6 వేల పెన్షన్ అందజేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె అహ్మద్ ఖాన్ డిమాండ్ చేశారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న దివ్యాంగులకు మేలు జరగడం లేదని, పెరుగుతున్న ధరలతో తమ జీవనం అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు రూ.6000 పెన్షన్ అందజేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల కేటాయింపులు మూడు శాతం ఉన్న రిజర్వేషన్ను ఐదు శాతానికి పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, బ్యాంకు తో సంబంధం లేకుండా ప్రభుత్వం నేరుగా 5 లక్షల రుణాలు దివ్యాంగులకు అందజేయాలని కోరారు. బ్యాక్ లాక్ పోస్టులలో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంపీ ఓ రమేష్ మాట్లాడుతూ ఆత్మస్థైర్యంతో దివ్యాంగులు స్వయం సమృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల సంఘం ఉపాధ్యక్షుడువెంకన్న యాదవ్, పోలగాని వెంకటేష్ గౌడ్, చింతల



బాలకృష్ణ,రాచూరి సైదులు, బొడ్డు సైదులు, పోలేపల్లి సోమయ్య, సామా మధు,ధనకొండ వెంకయ్య,రామారావు,ఎల్లయ్య, మహేష్, ఖలీం బాబా తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులకై తరలిరండి: విగ్రహ ప్రతిష్టపన కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు

### విగ్రహాల వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి)
అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ..దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు పూలే, అంబేద్కర్ అని విగ్రహ ప్రతిష్టపన కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు కొనియాడారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న జ్యోతిభా పూలే, డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్, పోచంపల్లి మాజీ జడ్పీటీసీ స్వర్గీయ కొంగరి భాస్కర్ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ వాల్ పోస్టర్లు ఎమ్మార్పీఎస్ నాయకులు దళిత సంఘాల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డిసెంబర్ 6వ తేదీన మహనీయుల విగ్రహాలు ఆవిష్కరించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ కొండమడుగు ఎల్లస్వామి కౌన్సిలర్ పెద్దల చక్రపాణి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుక్క దానయ్య నల్ల లక్ష్మణ్ కొమ్ము లక్ష్మణ్ కుక్క కుమార్ మాజీ సర్పంచ్ యాకరి నర్సింగ్ రావు అరుణోదయ సంఘం అధ్యక్షుడు మీసాల శ్రీను దేవిగారి ధనుంజయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

బుధవారం, 04 డిసెంబర్ 2024

## మాల సంఘం మండల అధ్యక్షుడి తొలగింపు : జిల్లా అధ్యక్షుడు పోకబత్తిని రాజేష్

గరిడేపల్లి,డిసెంబర్ 03(ప్రజా జ్యోతి):
మాల సంఘం గరిడేపల్లి మండల అధ్యక్షుడు గుంటి వీరయ్య ను తొలగించినట్లు జిల్లా అధ్యక్షుడు పోకబత్తిని రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ మాల మహానాడు సంఘానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న వీరయ్యను తొలగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన జెసి వీరారెడ్డి

సంస్థాన్ నారాయణపురం,
డిసెంబర్ 03, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి తనిఖీ చేశారు.





రికార్డులను పరిశీలించారు. పాఠశాల, హాస్టల్ గదులను మొత్తాన్ని పరిశీలించారు. వంటగది భోజనశాలను పరిశీలించి భోజనం రుచి చూశారు. పరిశుభ్రతను పాటించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో మాట్లాడి పాఠాలు చదివించారు. బోర్డుపై రాసి చూపించారు. కార్యక్రమంలో తహసిల్దార్ మామిడి కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ శివరంజని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బుమ్రాకు భయపడ్డ మైకేల్ వాన్!

పెర్త్ టెస్టులో జస్ప్రీత్ బుమ్రా అద్భుత ప్రదర్శనతో భారత్ విజయం సాధించి, సిరీస్‌లో 1-0 ఆధిక్యం సంపాదించింది. ప్రపంచంలోని అత్యుత్తమ పేసర్లలో ఒకరైన బుమ్రా, తన వేగం, లైన్, లెంగ్త్‌తో ఆస్ట్రేలియా బ్యాటర్లను ముప్పతిప్పలు పెట్టాడు. ఈ సందర్భంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్, బుమ్రాను ఎదుర్కోవడానికి ఒక సరళమైన మార్పు అవసరం అని పేర్కొంటూ, ఆస్ట్రేలియా తప్పిదాల నుంచి ఇంగ్లండ్ నేర్చుకోవాలని సూచించారు. 2025లో ఇంగ్లండ్ భారత్‌లో సుదీర్ఘ పర్యటన చేపట్టనుంది, ఇందులో 5 టెస్టులు, 5 టీ20లు, 3 వన్డేలు ఉంటాయి. ఈ సిరీస్‌లో బుమ్రా కీలక పాత్ర పోషిస్తాడని ఊహిస్తూ, వాన్ ఇంగ్లండ్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లను సమర్థవంతంగా వినియోగించాలని పిలుపునిచ్చాడు. ఆస్ట్రేలియాతో జరిగిన ఒక టెస్ట్ మ్యాచ్‌లో కుడిచేతి వాటం బ్యాటర్లపై బుమ్రా చూపిన ప్రభావాన్ని గుర్తు చేస్తూ, లెఫ్ట్ హ్యాండర్లు ఎక్కువగా ఉండడం అవసరం అని తెలిపారు. వాన్ తన కాలమ్‌లో పేర్కొన్నట్లుగా, బుమ్రా తన వేగంతో కుడిచేతి బ్యాటర్లకు ఎక్కువ ప్రమాదకరంగా మారాడు. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో తమ విజయంలో కీలకపాత్ర పోషించినప్పటికీ, భారత్ పర్యటన సమయంలో అతనికి ముందుభాగంలో మరింత ప్రాధాన్యత కల్పించాలని వాన్ అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు బుమ్రా ప్రభావాన్ని స్పష్టంగా చూపించగా, జట్టు సమతౌల్యాన్ని సాధించడానికి, బుమ్రా దాడిని తిప్పికొట్టడానికి అందరూ అందుబాటులో ఉన్న వ్యూహాలను పరిశీలిస్తున్నారు.



## హాస్టల్ విద్యార్థులకు రగ్గుల పంపిణీ

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి)
మండలంలోని 75 మంది ఎస్సి హాస్టల్ విద్యార్థులకు రగ్గులను తహశీల్దార్ మహేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ






విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. సుమారుగా 25 వేల రూపాయల విలువగల రగ్గులను మహమ్మద్ అబీద్ అలీ ఆర్థిక సహాయంతో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ నాగేశ్వరరావు ఎమ్మార్వై వెంకట్ రెడ్డి ఎస్సీ హాస్టల్ వార్డెన్ ఏ.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వం

- బిఆర్ఎస్వీ నాయకులు
- దామరచర్ల లో గురుకులాల పరిశీలన

మిర్యాలగూడ, డిసెంబర్ 03,( ప్రజాజ్యోతి ):
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడారి స్వామి యాదవ్ అన్నారు.
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ఆదేశానుసారంగా,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన చేపట్టిన గురుకులాల పోరుబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి గిరిజన గురుకుల





బాలుర పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలకు సొంత భవనం లేక నాణ్యమైన భోజనం, కూరగాయలు, సరుకులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,విద్యార్థులు పడుకోవడానికి వసతి సరిగా లేక, కిచెన్ షెడ్డు,డైనింగ్ హాల్స్,బాత్రూం లో సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల పాలనలో అన్ని గురుకులాల్లో కలిపి 48 మంది విద్యార్థులను బలిగొన్నదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 300 ఉన్న గురుకులాలను 1000 గురుకులాలు చేసి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తూ సొంత భవనాలు నిర్మిస్తూ వాళ్లకు సన్నబియ్యంతో ఆహారాన్ని అందించినటువంటి ఘనత కేసీఆర్ ప్రభుత్వందే నన్నారు.అబద్దము హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలలో విద్యార్థుల సంక్షేమం పట్టించుకోవట్లేదు అన్నారు. ఇకనైనా ప్రభుత్వాలు మేల్కొని విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించాలని,నాణ్యమైన భోజనాలు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి లలిత హతిరం నాయక్,బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ప్రకాష్ నాయక్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్, సాయికిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పట్ల స్నేహభావంతో మెరగాలి. ఎంపీడీవో

నాగారం డిసెంబర్ 3 ప్రజా జ్యోతి.
సమాజంలో ప్రతి ఒక్కరు దివ్యాంగుల పట్ల స్నేహభావంతో మెలగాలని ఎంపీడీవో మారయ్య అన్నారు. మంగళవారం దివ్యాంగుల దినోత్సవం ను



పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులపై చులకన భావాన్ని విడనాడాలని వారికి తోడుగా ఉంటూ ప్రేమతో వారి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వాసం ప్రభాకర్ కాంప్లెక్స్ హెచ్ఎం జ్ఞానేశ్వర చారి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం రాందాస్ నాయక్ ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి టీచర్స్ మీనా చంద్రశేఖర్ భాస్కర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ సాధనతో ఆరోగ్యం మేలు

ప్రజా జ్యోతి చిట్యాల (డిసెంబర్3)
మానసిక ప్రశాంతత కు యోగా ఎంతగానో దోహదపడుతుందని మండల విద్యాధికారి సైదా నాయక్ అన్నారు చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయుష్ డిపార్ట్మెంట్ హోమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ప్రత్యక్షంగా యోగాసనాలను ప్రదర్శించి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యకరమైన ఆనందకరమైన జీవనాన్ని గడపవచ్చని అన్నారు చదువు పట్ల ధ్యాస నిలిపేందుకు ధ్యానాన్ని సాధన చేయాలని సూచించారు యోగా శిక్షకులు బజరంగ్ ప్రసాద్ వైష్ణవిలు పలు క్లిష్టమైన యోగాసనాలను ప్రదర్శించి వాటి సాధన తో కలిగే ప్రయోజనాలను ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి మాధవి, హోమియో డాక్టర్ తయ్యబా, ఫిజికల్ డైరెక్టర్ జానకి, ఉపాధ్యాయులు మధుమతి శ్రీనివాస్ పద్మజ కోణం శ్రీనివాస్ కవిత సైదులు ప్రసన్న శైలజ శంకరయ్య సౌమ్య శ్రీనివాస్ తిరుమల తదితరులు పాల్గొన్నారు



## ఇందిరా మహిళ శక్తి కాంటీన్ ప్రారంభోత్సవం

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 03
(ప్రజాజ్యోతి)ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా భువనగిరి పట్టణములోని జిల్లా కోర్టు భవనముల ఆవరణలో ఏర్పాటు చేసిన





ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మంగళవారం రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజ్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ ప్రసన్న, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. హరినాథ్ మరియు న్యాయవాదులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## ఫోటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించాలి

– రాష్ట్ర ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం కోశాధికారి భీమిడి మాధవరెడ్డి

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి)
ఫోటోగ్రాఫర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఫోటోగ్రాఫర్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సంక్షేమ సంఘం కోశాధికారి భీమిడి మాధవరెడ్డి అన్నారు.



పట్టణ కేంద్రంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా అయిన హాజరై ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న నూతన కమిటీలకు సహకరించాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యామల అప్ప రెడ్డి ,జిల్లా అధ్యక్షులు భోగచంద్రశేఖర్ ,ప్రధాన కార్యదర్శి చిల్లా హరి రెడ్డి, కోశాధికారి తుని దశరథ, మండల అధ్యక్షులు దోర్నాల గణేష్ ,ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, కేమవిష్ణుమూర్తి, సహాయ కార్యదర్శి మచర్ల కృష్ణానంద, మాజీ అధ్యక్షుడు గుద్దేటి పాండు, కార్యవర్గ సభ్యులు గోదాసుశేఖర్ సకినాలసిద్దేశ్వర, చెరుపల్లి గణేష్, సభ్యులు రచ్చ వెంకటేష్, చింతల రామకృష్ణ, దోర్నాల రత్నం, పి.బాలలింగం తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో సహకార బ్యాంకు ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజాపేట డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)
రాజాపేట మండల కేంద్రంలో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ సభ్యులు బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగగా కార్యక్రమానికి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి, డైరెక్టర్స్ గొంగిడి మహేందర్ రెడ్డి, గుడిపాటి సైదులు , పాశం సంపత్ రెడ్డి , అందెం లింగం యాదవ్ , మొగిలి పాక రామచంద్రయ్య , నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్ , భువనగిరి యాదాద్రి జిల్లా డిసిఓ నామ శ్రీధర్ , ఎన్ డి సి సి బ్యాంకు జిఎం రవికాంత్ రెడ్డి , డీజీఎం కురువా నాయక్ , ఏజిఎం ఉదయ్ శ్రీ , బ్యాంకు మేనేజర్ అలీ షేర్ బ్యాంకు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్న మోడీ సర్కార్

– రాష్ట్రంలో అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు అయినా విజయోత్సవాలు

– సిపిఎం మహాసభలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

మిర్యాలగూడ, డిసెంబర్ 03,( ప్రజాజ్యోతి ): ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతూ మోడీ, ఆరోగ్యానికి అమలు చేయకుండా రాష్ట్రంలో రేవంత్ సర్కార్లు వ్యవహరిస్తున్నాయని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం





మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మోడీ సర్కార్ ఆదానీ, అంబానీలకు దేశ సంపద దోచిపెడుతుందన్నారు.
దేశ ప్రతిష్టకు భంగం కలిగించేలా అదానీపై అమెరికా కోర్టులో కేసు నమోదు అయిందని, ఈ విషయంపై ప్రధాని నోరు మెదపడం లేదని అన్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాష్ట్రంలో రేవంత్ సర్కారు విజయోత్సవాలు జరుపుకోవడం ఏమిటని ప్రశ్నించారు. హైడ్రా,మూసి ప్రక్షాళన అంటూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. పదిహేను వేల పేదలకు ముందే ఇల్లు నిర్మించి ఆ తర్వాత మూసి ప్రక్షాళన చేపట్టాలన్నారు. పంటలు పండని భూములను మాత్రమే తీసుకోవాలని చట్టాలు చెబుతున్న లగచర్లలో ఫార్మసిటీ కోసం పేదల భూములు గుంజుకోవటం కరెక్ట్ కాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు మహాసభ రూపకల్పన చేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ అంటేనే ఉద్యమాల గడ్డ ని, ప్రజా పోరాటాలతో పూర్వవైభవం తీసుకొస్తామన్నారు. సిపిఎం పోరాటాల ద్వారానే ప్రకాష్ నగర్, సుందర్ నగర్ పేదలకు ఇల్లు కట్టించడం జరిగిందని, హమాలీ కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు చేసేది సిపిఎం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, తుమ్మల వీరారెడ్డి,నారీ ఐలయ్య, డబ్బికారు మల్లేష్, సయ్యద్ హాసం, కందాల ప్రమీల, ప్రభావతి, రవి నాయక్తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు.. పేదరికం అడ్డుకాదు..,విద్యార్థుల తమ లక్ష్యాలను ఎంచుకోవాలి-మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు

నిడమానూరు ,డిసెంబర్ 03(ప్రజాజ్యోతి): చదువుకు పేదరికం అడ్డుకాదని, విద్యార్థులు తమకంటు లక్ష్యాలను ఎంచుకొని క్రమ శిక్షణ పట్టుదలతో





చదువుకుంటే విజయం సొంతమవుతుందని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు అన్నారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం షీటీం ఆధ్వర్యంలో నిడమనూరు మండలంలోని టీఎస్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ




మాట్లాడుతూ.. చదువులతోనే ఉన్నత స్థానం సాధ్యమవుతుందని, సమయపాలన పాటించకపోతే భవిష్యత్లో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఉత్తమమైన చదువులతోనే గోప్ప వ్యక్తులుగా ఎదుగుతారన్నారు. పట్టుదలతో చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరుప్రతిష్ఠలు తీసుకరావాలన్నారు. సత్ప్రవర్తన వంటి చదువులతో పాటుగా ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. షీటీం బృందం మాట్లాడుతూ.. డ్రాగ్స్ వల్ల కలిగే అనార్థలు, షీటీం బృందాలు మహిళలకు ఏవిదంగా ఉపయోగపడతాయి. అత్యవసర సమయంలో డయల్ 100 వల్లన ఉపయోగాలు, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 యొక్క అవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో హలియా సీఐ జనార్ధన్ గౌడ్, నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు, షీటీం ఎస్ఐ నరేష్, ప్రిన్సిపాల్ బూరుగునిర్మల,, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు,పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 03
(ప్రజాజ్యోతి)ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ కార్యక్రమము లో భాగంగా వైద్య శిభిరాల ద్వారా పట్టణ మరియు గ్రామ ప్రతి పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమము లో భాగంగా జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, యాదాద్రి భువసగిరి జిల్లా ఆధ్యర్యంలో ప్రతి మండల కేంద్రము మరియు మునిసిపాలిటి సందు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి గ్రామ మరియు పట్టణ పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.
ఈ వైద్య శిబిరాల ద్వారా సల్ప కాలిక రోగాలకు సత్వర చికిత్సను అందించి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సిబ్బందికి మైరుగైన చికిత్స కొరకు పెద్ద ఆసుపత్రులకి రిఫర్ చేయడం జరిగింది.
ఈ వైద్య శిబిరాల ద్వారా 1171 మంది పారిశుధ్య కార్మికులకి వైద్య పరీక్షలు నిర్వాహించి 995 మంది. పారిశుధ్య కార్మికులకి వివిధ వ్యాధులకి చికిత్స అందించడం జరిగింది. 10 మంది పారిశుధ్య కార్మికులను మెరుగైన చికిత్స కొరకు పెద్ద ఆసుపత్రులకి రిఫర్ చేయడం జరిగింది.



## పోలీసులు వేధిస్తున్నారంటూ పశువుల వ్యాపారస్తుల ధర్నా

మిర్యాలగూడ,డిసెంబర్ 03,( ప్రజాజ్యోతి ):
నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతీపురం వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద జడ్చర్ల హైవేపై మంగళవారం పశువుల వ్యాపారస్తుల ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు మాట్లాడారు. పశువులు తీసుకెళ్తున్న వాహనాలు ఆపి పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారన్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చి సంతలో పశువులు తీసుకెళ్లటం ఇబ్బందికరంగా మారిందని అన్నారు.ధర్నా విషయమై సమాచారం అందుకున్న ఎస్సై పిల్లి లోకేష్ సిబ్బంది తో అక్కడికి చేరుకుని వ్యాపారాలతో మాట్లాడారు. నిబంధనల ప్రకారం వాహనాలలో పశువులను తీసుకెళ్తే ఎటువంటి కేసులు నమోదు చేయమని అన్నారు. అనంతరం ధర్నా విరమింప చేశారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, హామీలు నెరవేర్చాలి : మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్.

రాజాపేట, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)
ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలను వెంటనే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయాలని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల వేళ





100 రోజుల్లో 6 గ్యారంటీలు ఏడాదిలో 66 వాగ్దానాలు ఐదేళ్ల పదవీకాలంలో మేనిఫెస్టో హామీలను నెరవేరుస్తామని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఏ ఒక్క గ్యారంటీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయక ఏడాది పాలనను పూర్తిచేసుకున్న సందర్భగా ప్రజలను విజయోత్సవాల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటిలను 400 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాజాపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో రాజపేట మండలంలోని అన్ని గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించినారు.పార్టీ జెండా వుపి మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ప్రారంభించి నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర,బిజెపి సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, కాయితి బాల్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మెందు భగవాన్ రెడ్డి, బూరుగు శేఖర్ రెడ్డి, మార్క శివకుమార్, జిల్లా, మండల నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

### ప్రభుత్వం దివ్యాంగులకు హక్కులను కల్పించడం

### దివ్యాంగుల కోసం ట్రై సైకిల్ ఇయరింగ్స్ ఇవ్వడం జరిగింది

### సమాజంలో వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుంది

### క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతుల పంపిణీ

### భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 03
(ప్రజాజ్యోతి)దివ్యాంగుల దినోత్సవ వేడుకలను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, జిల్లాగ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లాసంక్షేమ అధికారి నరసింహారావు, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య జ్యోతి ప్రజ్వలన చేసిఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజు పలు ప్రాంతాల నుండి ఇక్కడకు రావడం గొప్ప విషయం అన్నారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం ప్రత్యేక అవకాశాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.డిసెంబర్ ఒకటి నుంచి 9వ తేదీ వరకు ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. హాస్టల్ చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం జరుగు తుందన్నారు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అర్హులైన దివ్యాంగులకు ట్రై సైకిల్, హియరింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలలో ఉన్న దివ్యంగులకు వారి వారి వైకల్యంబట్టి పరికరాల అందించడంజరుగుతుందన్నారుజిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దివ్యాంగుల కోసం త్వరలో ప్రత్యేకంగా ఒక్క సోమవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. దివ్యాంగులు శారీరక లోపమే గాని మానసికంగా మంచి వారన్నారు దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. దివ్యాంగుల కోసం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ర్యాంప్ లు కట్టించడం జరిగిందన్నారు. అర్హులైన దివ్యాంగుల కోసం ట్రై సైకిల్, బ్యాటరీ సైకిల్ ను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.దివ్యాంగులకు ఉపాధి హామీ పథకం కింద వారి సామర్థ్యాన్ని బట్టి జాబ్ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో జిల్లాలో కృత్రిమ అవయవాల కోసం ప్రత్యేకమైన క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపు ద్వారా వారి వారి వైకల్యం ను బట్టి పరికరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ జిల్లాలో సదరం క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. దివ్యాంగులందరూ తమ తమ ప్రతిభతో వివిధ రంగాల్లో ముందుకు వెళ్తున్నారన్నారు. దివ్యాంగులు శరీర లోపమే గాని మానసికంగా, స్థిరమైన ఆరోగ్యం కలిగి ఉంటారు అన్నారు. దివ్యాంగులు మన దేశం నుండి స్వర్ణ పథకాలు కూడా సాధించారన్నారు. మనదేశం 20వ స్థానంలో ఉ ందన్నారు. దివ్యాంగులకు 23 .11.2024 న ఆటల పోటీలు నిర్వహించగా.గెలుపొందిన వారికి బహుమతులు . భువనగిరి ఎంఎల్ఏ మరియు కలెక్టర్ ప్రధానం చేయడం జరిగింది. దివ్యంగా కమిటీ మెంబర్లను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, సిడిపిఓలు, ఏపీఎంలు, దివ్యాంగుల అసోసియేషన్స్ వారు.జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









## నిప్పు అటవీకి ముప్పు అవగాహన సదస్సు

మఠంపల్లి డిసెంబర్ 3 ప్రజా జ్యోతి
మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిప్పు అటవీకి ముప్పు అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆనంద్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అడవులను అగ్ని భారీ నుండి కాపాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అడవులను కాపాడుకోవాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రదీప్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు



ప్రజాజ్యోతి

బుధవారం, 04 డిసెంబర్ 2024

# రోడెక్కిన పత్తి రైతులు

## తేమపేరుతో నిండా ముంచుతున్న మిల్లర్లు

## మిల్లర్ల కొమ్ము కాస్తున్న అధికారులు: రైతులు

చింతపల్లి డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి)

పత్తి మిల్లర్లు తేమపేరుతో నిండా ముంచుతున్నారంటు చింతపల్లి మండల కేంద్రంలోని మంగళవారం నాడు పత్తి రైతులు ధర్నాకు దిగారు.అయితే వాతావరణం కూడా వర్షం కురుస్తు తడిగా ఉండటంతో మిల్లర్లకు అనుకూలంగా మారింది. దీంతో మిల్లర్లు ఆడిందే ఆట



పాడింది పాటగా కొనసాగుతుంది. దీని అదునుగా చేసుకున్న సీసీఐ అధికారులు ఏకంగా పత్తిని కొనుగోలు చేయడమే మానేస్తున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీంతో రైతులు ట్రాక్టర్లతో ప్రధాన రహదారిపై ధర్నా చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వాతావరణం అనుకూలించక ఇప్పటికే చాలా నష్టపోయామని ఇప్పుడు నిలువ చేసిన పత్తిని కూడా కొనకపోతే మాకు చావే గతంటూ కంటతడి పెడుతున్నారు. అయితే సీసీఐ అధికారుల నిర్లక్ష్యంతో దళరుల పత్తి మాత్రమే కొనుగోలు చేస్తున్నారని రైతులు తీసుకొచ్చిన పత్తిని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఒక ట్రాక్టర్ లోడ్ పత్తికి క్వింటల్ నుండి రెండు క్వింటాల పత్తిని కోత విధిస్తూ నిండా ముంచుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా పత్తి మిల్లర్లపై ప్రజాజ్యోతి పత్రికలో



కథనాలు వచ్చినప్పటికీ నామ మాత్రపు తనిఖీలు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు దీంతో రెచ్చిపోయిన మిల్లర్లు ఇష్టానుసారం వ్యవహరిస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారనడానికి ఈ ధర్నా ఒక నిదర్శనం.రంగంలోకి దిగిన పోలీసులు పైఅధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేసే విధంగా చూస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించుకున్నారు. అమ్మ కలెక్టరమ్మ మా కష్టాలు చూడమ్మా అంటు రైతుల వేడుకోలు

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం.. పట్టణంలో భారీ ర్యాలీ

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

## వారి సమస్యల పరిష్కారానికి కృషి: డిఆర్ఓ అమరేందర్

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

మహిళ శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ నల్లగొండ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం అంబేద్కర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి




ముందుగా క్లాక్ టవర్ సెంటర్లో ర్యాలీని జాయింట్ కలెక్టర్ జె. శ్రీనివాస్ ఐఏఎస్ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ సెంటర్ నుండి అంబేద్కర్ ఆడిటోరియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఆర్ఓ అమరేందర్ హాజరై దివాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. దివాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. వారి పట్ల చిత్తశుద్ధితో పని చేయడం జరుగుతుందని, ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి దివాంగుల చట్టం 2016 ను అమలు చేయడానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారిని కేవీ కృష్ణవేణి మాట్లాడుతూ దివాంగుల సమస్యల పరిష్కారానికి చట్టాన్ని సమర్థవంతంగా అమలు జరపడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వారి సమస్యలకు పరిష్కారాన్ని కృషి చేస్తుందని, దివాంగులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం 43 యూనిట్లు వరకు చేయడం జరిగిందని, వారికి ఆర్థిక సహాయం ఒక లక్ష యాభై వేలు 100 శాతం సబ్సిడీతో చెల్లించడం



జరుగుతుందని అన్నారు. దివాంగులకు అందించే పరికరాలను ఆన్లైన్లో అప్లై చేయడం వారికి ఉపకారణాలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దివాంగులకు నిర్వహించిన ఆటల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. దివాంగ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి. అంతేకాకుండా దివ్యాంగుల జిల్లా స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు దివాంగులకు సేవ చేసిన సంఘాల నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, అదనపు జిల్లా వైద్య అధికారి కళ్యాణ్ చక్రవర్తి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి విమల, దివాంగుల సంఘాల ప్రతినిధులు, సిడిపివోలు, లావణ్య, ఆశ్ర, అంజు, ఉదయశ్రీ, హరిత, ఆఫీస్ సిబ్బంది వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, సునీత, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సి ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సభ్యత్వ కార్యక్రమం

అడ్డగూడూర్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కుర్ విద్యుత్ సబ్డివిజన్ కార్యాలయం లో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఏం ఆర్ రవీందర్ ఆధ్వర్యంలో ఎస్సి ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల 2025-2026 నూతన సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా మోత్కుర్ ఏ డి ఈ బాలునాయక్ కు సభ్యత్వం అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు




వంగాల మల్లేష్ కార్యదర్శి బొట్ల రాజేశ్వర్ డివిజన్ అధ్యక్షులు సిలువేరు జైపాల్ కార్యదర్శి విరుగు శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంలా దుర్గయ్య పాల్గొన్నారు నూతన సంవత్సర సభ్యత్వలను లైన్ఇన్స్పెక్టర్ పాపులు, లైన్ మెన్ లు కాంతారావు ఏ ఎల్ ఏం లు, శివ, శ్రీను, రవి తేజ, మహిళా నాయకురాలు స్వాతి లకు సభ్యత్వం అందజేయడం జరిగింది నాయకులు మాట్లాడుతు ఎస్సి ఎస్టీ విద్యుత్ ఉద్యోగులు ఐక్యంగా ఉండి మన హక్కులు సాధించుకుందాం అని అన్నారు

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

రామన్నపేట, డిసెంబర్ 3( ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలోని స్థానిక భవిత పాఠశాల ప్రపంచ దివ్యంగుల



దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఫైర్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మిర్జా షఫీ బేగ్ విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేసినారు అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని వారి నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక వనరు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి,ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్,ఫైర్ సిబ్బంది బి రమేష్, లవణం నరేందర్,కోట రవి,భవిత స్కూల్ సిబ్బంది ఝాన్సీ, శిరీష విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## పురపాలక సంఘ పరిధిలో 2 కె ర్యాలీ

### - మున్సిపల్ సిబ్బందికి వైద్య శిబిరం ఏర్పాటు

హుజూర్ నగర్, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ పురపాలక సంఘ పరిధిలో మంగళవారం ప్రజాపాలన విజయోత్సవంలో భాగముగా పట్టణంలో 2కె ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముగిసిన అనంతరం కార్యాలయ ఆవరణములో మున్సిపల్ సిబ్బంది అందరికీ వైద్య శిభిరం ఏర్పాటు చేసి అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్ ఛైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కమీషనర్ కె. శ్రీనివాస్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, ఎన్ ఎస్ పి స్కూల్ విద్యార్థులు, వైద్య అధికారులు, వారి బృంధం, పురపాలక సంఘ సిబ్బంది, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.



## ప్రిన్సిపాల్ ను వెంటనే సరెండర్ చేయండి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ త్రిపాఠి**
**శాలిగౌరారం మండలం వల్లాల ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**
**పాఠశాల వంటగది, సరుకులు, పరిసరాల అపరిశుభ్రం పై ఆగ్రహం**

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: పాఠశాలతో పాటు, వంటగది, డైనింగ్, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించినందుకుగాను శాలిగౌరారం మండలం వల్లాల ఆదర్శ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కె. కృష్ణమోహన్ ను సరెండర్ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.మంగళవారం ఆమె వల్లాల మోడల్







స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల వంటగదిని, వంటగదిలోని సరుకులను, వంటగది పరిసరాలను, అదేవిధంగా పాఠశాల పరిసరాలను తనిఖీ చేసిన సందర్భంగా వంట గదిలో అపరిశుభ్ర వాతావరణం ఉండడం, అంతేకాక సరుకులు, కూరగాయలు అన్నింటిని శుభ్రంగా ఉంచకపోవడం, వీటన్నింటి పట్ల నిర్లక్ష్యం వహించినందుకు గాను పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ కె. కృష్ణ మోహన్ ను సరెండర్ చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆయా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారితో వివిధ అంశాలపై ప్రశ్నలు,జవాబులు అడిగి తెలుసుకున్నారు.

## రైతాంగానికి ఏమి చేశారని సంబరాలు.?

**కేంద్రం డి ఏ పి ధరలు తగ్గించాలి.**
**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 04(ప్రజాజ్యోతి): ఎన్నికల ముందు రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండారైతుల సంబరాలు అని ప్రభుత్వం ఆర్భాటంచేయడంలో అర్థం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు రైతాంగానికి రుణమాఫీ చేస్తామని



చెప్పారని,సంవత్సరకాలం అవుతున్న నేటికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ నోచుకోలేదన్నారు.రైతు భరోసా ఎకరాకు 15000 చొప్పున ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదన్నారు.రైతు పండించిన అన్ని రకాల పంటలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి నేడు సన్న రకాలకు మాత్రమే బోనస్ ఇస్తామనటం సిగ్గుచేటు అన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వండిఏపి ధరలను మూడుసార్లుపెంచడం మూలంగా రైతాంగంపై బస్తాకు 200 రూపాయలు భారం పడుతుందన్నారు.ప్రభుత్వం వెంటనే డి ఏ పి ఇతర ఎరువులు,పురుగుల మందులుసబ్సిడీ ధరకేఇవ్వాలనికేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు విడనాడకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## కలెక్టరేట్లో ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు.

సూర్యాపేట కలెక్టరేట్,డిసెంబర్ 03(ప్రజాజ్యోతి): కళాకారుల నృత్య నాటక ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ,నేరేడుచర్ల



మున్సిపల్ చైర్ పర్సన్ ప్రకాష్ బాబు,హుజూర్నగర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కోతి సంపత్ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రంగారావు జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చక్కగా వివరించారని,కళాకారులు చేసిన ప్రదర్శన నా తెలంగాణ నృత్య రూపకం,ప్రజా పాలన నాటకం,అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ జాతీయ గీతం అందరిని ఆకట్టుకుందని తెలిపారు.కళా ప్రదర్శనలు ద్వారా సామాజిక సందేశాలు ప్రజల హృదయాలకు చేరేలా చేశారని కలెక్టర్ అన్నారు.నవంబర్ 24 హుజూర్నగర్ లో చేసిన కార్యక్రమంలో అలేఖ్య బృందం,ప్రదర్శించిన అంతడుపుల నాగరాజు బృందం చేసిన ప్రదర్శన చాలా బాగుందని,ప్రదర్శనల ద్వారా నాటకాల ద్వారా చేసే ప్రభుత్వ పథకాలకు ప్రచారం ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని కళాకారుల ప్రదర్శనలు చాలా బాగున్నాయి అని కలెక్టర్ పేర్కొన్నారు అనంతరం టీం లీడర్ అంతడుపుల నాగరాజు ను కలెక్టర్ తేజస్ సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ అన్నపూర్ణ నేరేడుచర్ల చైర్పర్సన్ ప్రకాష్ బాబు హుజూర్నగర్ వైస్ చైర్పర్సన్ కోతి సంపత్ రెడ్డి.ఈ కార్యక్రమం విజయవంతం ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ తేజస్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్,తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి,డిపిఆర్ఓ ఏ రమేష్ కుమార్ డి ఏ





ఈ ఓ మల్లేశం,డిటిడిఓ శంకర్,డిఇఓ అశోక్,డివైస్ ఓ జి రామచంద్రరావు,డిఎస్ఓ రాజేశ్వర్,డిఎంహెచ్వో కోటాచలం,ఎస్సీ అభివృద్ధి అధికారి లత,డిస్ట్రిక్ట్ వెటర్నరీ ఆఫీసర్ డి శ్రీనివాసరావు,ఈ సంస్కృతిక కార్యక్రమాల్లో నాటకానికి సంబంధించి యుగేందర్,గీతాలు పాడిన యాకన్న పాటలు అందరినీ అలరించాయి.

## 5న జర్నలిస్టులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్

ప్రతి జర్నలిస్టు సద్వినియోగం చేసుకోవాలి: ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: యశోద హాస్పిటల్, మలక్ పేట సౌజన్యంతో ఈనెల ఐదున జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ప్రెస్ క్లబ్,నల్గొండ ప్రతినిధులు తెలిపారు. ఈమేరకు మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశం లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మీడియా కార్యదర్శి కిరణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆశ్వాక్ అహ్మద్, మలక్ పేట యశోదా హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సాజిద్ లు వివరాలు వెల్లడించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... నిరంతరం ఉరుకుల పరుగుల జీవితంలో జర్నలిస్టులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, వారి సంక్షేమం కోసమే ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కార్తీక వనభోజనాలకు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారని తెలిపారు. ఈనెల 5న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని, హెల్త్ క్యాంపు నిర్వహణకు వైద్య రంగంలో అపార అనుభవం ఉన్న ప్రముఖ యశోద హాస్పిటల్ వారు ముందుకు వచ్చారన్నారు. యశోద హాస్పిటల్స్ సహకారంతో జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును జిల్లా కేంద్రం లో పని చేస్తున్న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మలక్ పేట యశోద హాస్పిటల్ సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి మాట్లాడుతూ ఈ మెగా హెల్త్ క్యాంపులో కార్డియాలజీ, ఆర్థోపెటిక్, గైనిక్, షుగర్, బిపి, ఈసిజి, 2డి ఈకో, బిఎండి బోన్ మినరల్ టెస్ట్, వెంటనే రిజల్ట్ వచ్చే టెస్టులన్నీ చేస్తామని తెలిపారు. అందుబాటులో లేని టెస్టులను మలక్




పేట యశోద హాస్పిటల్ లో 50 శాతం డిస్కౌంట్తో ఏర్పాటు చేశామని, జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టెస్టులలో ఏమైనా ఆరోగ్య సమస్యలు నిర్ధారణ అయితే జర్నలిస్ట్ హెల్త్ కార్డు ద్వారా యశోద హాస్పిటల్ లో వైద్యం అందజేస్తామన్నారు.

## ఆర్డీఓ కి వినతిపత్రం అందజేత

– ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ నిర్మాణంకు, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

చౌటుప్పల్ డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి ) జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ నిర్మాణం కు స్థలం కేటాయించాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డికి ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ యూనియన్ జర్నలిస్టులు విజ్ఞప్తి చేశారు. ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.సొంత ఇల్లు లేక జర్నలిస్టులు ఇంటి కిరాయిలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ది చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలన్నారు. టోలు గేట్ వద్ద జర్నలిస్టుల వాహనాలకు టోలు మినహాయింపాలని జర్నలిస్టులు కోరారు.



## ఇంగ్లీష్ పిఆర్ టి పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

నిడమనూరు,డిసెంబర్ 03(ప్రజాజ్యోతి): నిడమనూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న అతిధి ఉపాధ్యాయ ఇంగ్లీష్ పిఆర్ టి ఉద్యోగానికి అర్హులైన మహిళ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ పద్మ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారు రెండు రోజుల్లో దరఖాస్తులను నిడమనూరు కేజీబీవీ పాఠశాలలో ఇవ్వాలని, గ్రాడ్యూయేట్ బీఈడీతో పాటు టెట్ అర్హత కలిగి ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఒక్క ఏడాది కాలం పని చేయాల్సి ఉంటుందని సూచించారు.

## ఫాస్టెస్ట్ సెంచరీలతో రెచ్చిపోతోన్న ఉర్విల్ పటేల్

భారత్ తరపున టీ20 క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ఉర్విల్ పటేల్.. ఈ ఫీట్ చేసిన 6 రోజుల తర్వాత మరోసారి అద్భుతం సృష్టించాడు. తాజాగా 36 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఐపీఎల్ 2025లో అమ్ముడుపోకుండా మిగిలిపోయిన తర్వాత అతని బ్యాట్ నుంచి ఇది రెండవ తుఫాను సెంచరీగా నిలిచింది. ఇటీవల నవంబర్ 27న త్రిపురపై



28 బంతుల్లో సెంచరీ సాధించాడు. దీంతో రిషబ్ పంత్‌ను ఓడించి టీ20లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన భారత బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇప్పుడు ఉత్తరాఖండ్‌తో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గుజరాత్ తరపున ఆడిన ఉర్విల్ 41 బంతుల్లో 115 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతని అద్భుత ఇన్నింగ్స్‌తో గుజరాత్ 41 బంతుల్లో 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఉర్విల్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. దీంతో గుజరాత్ తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును తానే బద్దలు కొట్టాడు. ఉర్విల్ రూ. 30 లక్షల బేస్ ధరతో ఐపీఎల్ వేలంలోకి ప్రవేశించాడు. కానీ, ఏ ఫ్రాంచైజీ అతనిపై ఆసక్తి చూపలేదు. దీంతో అతను అమ్ముడుపోలేదు. కానీ, ఇప్పుడు ఫ్రాంచైజీలు అతని తుఫాన్ ఇన్నింగ్స్‌తో చింతిస్తున్నాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. గుజరాత్ తరపున ఆదిత్య తారే అత్యధికంగా 26 బంతుల్లో 54 పరుగులు చేశాడు. అతనికి తోడు రవికుమార్ సమర్థ్ 54 పరుగులు చేశాడు. గుజరాత్‌లో విశాల్ జైస్వాల్ 27 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. 108 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన గుజరాత్ 13.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ పటేల్ 41 బంతుల్లో 115 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. అతను తన తుఫాను ఇన్నింగ్స్‌లో 8 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టాడు. అతడితో పాటు కెప్టెన్ అక్షర్ పటేల్ 18 బంతుల్లో 28 నాటౌట్‌గా నిలిచాడు.

### బుమ్రాకు భయపడ్డ మైకేల్ వాన్!

పెర్త్ టెస్టులో జస్ప్రీత్ బుమ్రా అద్భుత ప్రదర్శనతో భారత్ విజయం సాధించి, సిరీస్‌లో 1-0 ఆధిక్యం సంపాదించింది. ప్రపంచంలోని అత్యుత్తమ పేసర్లలో ఒకరైన బుమ్రా, తన వేగం, లైన్, లెంగ్త్‌తో ఆస్ట్రేలియా బ్యాటర్లను ముప్పతిప్పలు పెట్టాడు. ఈ సందర్భంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్, బుమ్రాను ఎదుర్కోవడానికి ఒక సరళమైన మార్పు అవసరం అని పేర్కొంటూ, ఆస్ట్రేలియా తప్పిదాల నుంచి ఇంగ్లండ్ నేర్చుకోవాలని సూచించారు. 2025లో ఇంగ్లండ్ భారత్‌లో సుదీర్ఘ పర్యటన చేపట్టనుంది, ఇందులో 5 టెస్టులు, 5 టీ20లు, 3 వన్డేలు ఉంటాయి. ఈ సిరీస్‌లో బుమ్రా కీలక పాత్ర పోషిస్తాడని ఊహిస్తూ, వాన్ ఇంగ్లండ్ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటర్లను సమర్థవంతంగా వినియోగించాలని పిలుపునిచ్చాడు. ఆస్ట్రేలియాతో జరిగిన ఒక టెస్ట్ మ్యాచ్‌లో కుడిచేతి వాటం బ్యాటర్లపై బుమ్రా చూపిన ప్రభావాన్ని గుర్తు చేస్తూ, లెఫ్ట్ హ్యాండర్లు ఎక్కువగా ఉండడం అవసరం అని తెలిపారు. వాన్ తన కాలమ్‌లో పేర్కొన్నట్లుగా, బుమ్రా తన వేగంతో కుడిచేతి బ్యాటర్లకు ఎక్కువ ప్రమాదకరంగా మారాడు. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో తమ విజయంలో కీలకపాత్ర పోషించినప్పటికీ, భారత్ పర్యటన సమయంలో అతనికి ముందుభాగంలో మరింత ప్రాధాన్యత కల్పించాలని వాన్ అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు బుమ్రా ప్రభావాన్ని స్పష్టంగా చూపించగా, జట్టు సమతౌల్యాన్ని సాధించడానికి, బుమ్రా దాడిని తిప్పికొట్టడానికి అందరూ అందుబాటులో ఉన్న వ్యూహాలను పరిశీలిస్తున్నారు.

## శ్రీకాంత్ చారి 15వ వర్ధంతికి హాజరుకాని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు

### స్థానిక ఎమ్మెల్యే ఎందుకు రారు శంకరమ్మ ఆవేదన

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 03 (ప్రజాజ్యోతి) మోత్కూరు మండలం పొడిచేడులో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సభ నిర్వహించిన తల్లిదండ్రులు శంకరమ్మ, వెంకటాచారి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరై శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఇట్టి వర్ధంతి సభకు హాజరుకాని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సభకు రావాలని ఆహ్వానించినా ఎమ్మెల్యే రాలేదని తల్లి శంకరమ్మ ఆవేదన వ్యక్తం చేశారు ఆత్మ బలిదానం చేసుకున్న ఈ ప్రాంత బిడ్డకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ పదవులు అయిదేళ్లలో ఉంటయ్ పోతయ్ కానీ శ్రీకాంతాచారి త్యాగం జీవితకాలం సువర్ణాక్షరాలతో లిఖించదగిందని ఆమె అన్నారు శ్రీకాంతాచారి కుటుంబం కోసమో, భార్య పిల్లల కోసమో ప్రాణ త్యాగం చేయలే 4 కోట్ల ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిండు సామేల్ అన్న నీ సీటుకేమైన అడ్డొచ్చానా ఎవరి మాటలో పట్టుకుని సభకు రాలే 50 వేల ఓట్లతో గెలిచిన నువ్వు ఏ ఒక్క వర్గానికో పనిచేయడం కాదు అందరిని కలుపుకొని పనిచేయాలి నా బిడ్డ త్యాగంతోనే ఏర్పడ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సామేల్ కు గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా అవకాశం ఇచ్చారు శ్రీకాంత్ చారి చనిపోయిన రోజు ఎంత ఏడ్చానో స్థానిక ఎమ్మెల్యేగా మీరు సభకు రాకుండా అవమానించడంతో అంతకన్న ఎక్కువగా బాధపడుతున్న ఈ అవమానాలన్నింటిని చూస్తుంటే పొడిచేడు తుంగతుర్తి లో ఎందుకుందన్న బాధ కలుగుతోంది. చెల్లె నేను వస్తా అని చెప్పిన ఎమ్మెల్యే అయిలన్న రావడం ఎంతో సంతోషాన్ని కలిగించింది గతేడాది ఇదే రోజున కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు



కాగా శ్రీకాంత్ చారికి అంకితమిస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించగా తల్లిగా నాకెంతో ఆనందం కలిగింది పొడిచేడు గ్రామాన్ని ముఖ్యమంత్రి దత్తత తీసుకొని అభివృద్ధి పరచాలని శంకరమ్మ తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు సంజీవరెడ్డి మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పొడిచేడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పెళ్లి పీటలెక్కనున్న పీవీ సింధు

భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు అతి త్వరలో పెళ్లి పీటలెక్కనున్నారు. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త వెంకట దత్తసాయిని ఆమె వివాహమాడనున్నారు. రెండు ఒలింపిక్ పతకాల విజేత, ప్రపంచ మాజీ ఛాంపియన్ సింధు పెళ్లి బాజాకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 22న సింధు-దత్తసాయి ఒక్కటికానున్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వైభవంగా వివాహం జరగనుంది. అనంతరం డిసెంబర్ 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ జరగనుంది. ఈ నెల 20 నుంచి సింధు పెళ్లి వేడుకలు మొదలు కానున్నాయి. పొసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వెంకట దత్త సాయి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కాగా, ఇరు కుటుంబాలకు ఎప్పటినుంచో పరిచయం ఉందని పీవీ సింధు తండ్రి పీవీ రమణ తెలిపారు. నెల కిందటే పెళ్లి ఖాయం చేసుకున్నామని చెప్పారు. వచ్చే ఏడాది జనవరి నుంచి సింధు వరుసగా టోర్నీలు ఆడనుందని, అందుకే డిసెంబర్‌లో పెళ్లి ముహూర్తం పెట్టుకున్నామని పీవీ రమణ చెప్పారు. పెళ్లి వేడుకను ఉదయ్‌పూర్‌లో, రిసెప్షన్‌ను హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా, పీవీ సింధు ఇటీవల రెండేళ్ల తర్వాత అంతర్జాతీయ టైటిల్ గెలుచుకున్న సంగతి తెలిసిందే. 2 సంవత్సరాల 4 నెలల 18 రోజుల తర్వాత టైటిల్ నిరీక్షణకు తెరదించింది. సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ టైటిల్ గెలిచింది. కాగా, పీవీ సింధు 2016 రియో ఒలింపిక్స్‌లో రజతం, 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకాలు నెగ్గింది. 2019 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది. 2017, 2018 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో రజతం, 2013, 2014లలో కాంస్య పతకాలు నెగ్గింది.



ఓవరాల్‌గా అయిదు ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకాలు సాధించింది. కామన్వెల్త్ క్రీడల్లో అయిదు పతకాలు గెలిచింది.

## ఆర్సీబీ కెప్టెన్సీ పగ్గాలను విరాట్ కోహ్లి తిరిగి అందుకుంటాడు




ఐపీఎల్ మెగా వేలం ముగిసింది. జెడ్డా వేదికగా జరిగిన ఆక్షన్‌లో మొత్తంగా 182 మంది ఆటగాళ్ల కోసం 10 ఫ్రాంఛైజీలు రూ.639.15 కోట్లు ఖర్చుపెట్టాయి. గత 17 సీజన్లుగా ప్రతిసారి ఫేవరేట్‌గా బరిలోకి దిగి కప్‌ను అందుకోలేక రిక్తహస్తాలతో వెనుదిరుగుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈసారి వేలంలో సంయమనంతో వ్యవహరించింది. తొలిసారి స్టార్ ప్లేయర్ల కోసం పోటీపడకుండా పటిష్టమైన తుదిజట్టు నిర్మాణం కోసం ఆర్సీబీ తీవ్రంగా శ్రమించింది. గతంలో స్టార్లను నమ్ముకుని టైటిల్‌ను అందుకోలేకపోయిన బెంగళూరు మేనేజ్మెంట్ తమ ప్రణాళికలను మార్చుకుంది. దూకుడుగా వ్యవహరించకుండా మెగా వేలంలో ఏకంగా రూ.75 లక్షలను మిగిల్చుకుంది. రెండు ఆర్‌టీఎమ్‌లను ఉపయోగించనే లేదు. మహ్మద్ సిరాజ్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, విల్ జాక్స్‌లను ఆర్‌టీఎమ్‌తో ఆర్సీబీ సొంతం చేసుకోలేదనే పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. అయితే వేలంలో ఆర్సీబీ వ్యవహరించిన తీరును టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కొనియాడాడు. అలాగే ఆర్సీబీ కెప్టెన్సీ పగ్గాలను విరాట్ కోహ్లి తిరిగి అందుకుంటాడని అభిప్రాయపడ్డాడు. "వేలంలో ఆర్సీబీ అద్భుతంగా వ్యవహరించింది. బ్యాలెన్స్‌గా ఉంటూ సంయమనంతో ఎదురుచూశారు. ఎన్నో ఫ్రాంచైజీలు భారీ మొత్తంతో వేలంలోకి వచ్చాయి. వాళ్లు వేలంలో దూకుడుగా ముందుకు వెళ్లారు. కానీ ఆర్సీబీ వద్ద ఎంతో డబ్బు ఉన్నప్పటికీ ఓపికగా వ్యవహరించింది"

"మనకు ఎవరు కావాలి? వాళ్ల కోసం మనం ప్రయత్నించాలి. ఓవరాల్‌గా టీమ్ నాకు ముఖ్యం. 12 నుంచి 14 మంది ఆటగాళ్లు కావాలి. మన పరిస్థితుల్లో పనికొచ్చేలా తీసుకోవాలి. ఆర్‌టీఎమ్‌లు ఉన్నా, అవసరం లేకపోతే ఉపయోగించకూడదు. అంతిమంగా నాకు కావాల్సిన ఆటగాళ్లను దక్కించుకోవాలి.. అనే తీరులో వేలంలో ఆర్సీబీ పాల్గొంది" "ఇక విరాట్ కోహ్లి కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకుంటాడని భావిస్తున్నాను. వాళ్లు కెప్టెన్ కోసం వేలంలో వెళ్లలేదు కాబట్టి భావిస్తున్నాను. మరొకరిని నియమించాలని భావిస్తే తప్ప కోహ్లినే కెప్టెన్. కోహ్లి కాకుండా మరో ప్లేయర్ ఆర్సీబీ జట్టు పగ్గాలు అందుకుంటాడని భావించట్లేదు" అని రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో పేర్కొన్నాడు.